Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 140 | sunday : 11.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :140 | శనివారం : 11.05.2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774



# సీజ్ ఫైర్ బ్రేక్..

## మళ్లీ కాల్పులకు తెగబడ్డ పాకిస్థాన్

ఓ వైపు కాల్పుల విరమణ అంటూనే.. మరోవైపు కవ్వింపు చర్యలకు దిగింది పాకిస్థాన్. కాల్పుల నిలుపుదలకు అంగీకరించిన కొద్ది గంటలకే పాక్ కుటిల బుద్ధిని ప్రదర్శించింది. జమ్మూ కశ్మీర్ లోని అనంతానాగ్, బుద్గామ్, శ్రీనగర్ తదితర ప్రాంతాల్లో పాక్ డ్రోన్లను గుర్తించినట్లు స్థానికులు తెలిపారు. అంతే కాకుండా శ్రీనగర్, జమ్మూ, ఉదంపూర్, పురా, అఖ్నూర్, చాంబ్, బింబర్ ప్రాంతాల్లో మోర్టార్ షెల్స్తో దాడులు చేస్తోంది. ఈ క్రమంలోనే స్ట్రాంగ్ కౌంటరివ్వాలని భారత ప్రభుత్వంకు పూర్తి అధికారాలిచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు శ్రీనగర్లో బ్లాకౌట్ విధించారు. సీజ్ ఫైర్ ఒప్పందం ఏమైందని ఒమర్ ప్రశ్నించారు. దీంతో ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా మారోసారి హాట్ టాపిక్ గా మారింది. ఇవాళ సాయంత్రమే మిలిటరీ యాక్షన్, ఫైరింగ్ నిలిపివేతకు పాక్, భారత్ అంగీకరించిన విషయం తెలిసిందే. కానీ ఈ తరహ చర్యలకు పాకిస్థాన్ పాల్పడడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మరోవైపు జమ్మూలోని ఆర్ఎస్ పుర ప్రాంతంలో అంతర్జాతీయ సరిహద్దులో కాల్పులు జరగగా.. బీఎస్ఎఫ్ ఎస్సై ఇంతియాజ్ అమరుడయ్యారు. సరిహద్దు ఔట్ పోస్టుకు ఆయన నేతృత్వం వహించినట్టు తెలుస్తోంది. ఇంతియాజ్ కుటుంబ సభ్యులకు బీఎస్ఎఫ్ ప్రగాఢ సానుభూతి తెలిపింది. అంతే కాకుండా సీజ్ ఫైర్ నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాలు కుదుటపడ్డాయి. పంజాబ్ బ్లాక్అవుట్ ఆంక్షలు ఎత్తివేయగా.. గుజరాత్‌లోని కచ్‌లోనూ బ్లాక్అవుట్ ఆంక్షలు సడలించారు.ఇక కాల్పుల విరమణ ప్రకటన అనంతరం.. మోడీ ఉన్నతస్థాయి సమీక్షనిర్వహిస్తున్నారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి జై శంకర్‌లతో భేటీ అవుతున్నారు. ఎన్ఎస్ఏ అజిత్ దోభాల్, సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్‌తోపాటు త్రివిధ దళాల అధిపతులు హాజరు అయినట్టు సమాచారం.

## ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పారు

- భారత సైనికులకు మద్దతుగా కిషన్‌రెడ్డి కీలక పిలుపు
- భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టుబెట్టారు



చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్

పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పారని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టుబెట్టారని - మిగతా3లో



## మే 27నే కేరళకు నైరుతి రుతుపవనాలు

- నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందే ప్రవేశించనున్నాయి.
- జులై 8 నాటికి ఇవి దేశమంతా విస్తరిస్తాయి
- ఈ సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం



## రూ.300 కోట్లతో లక్నోలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్..

- మే 11న ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్
- స్ట్రాటజిక్ మెటీరియల్స్ టెక్నాలజీ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాన
- తమిళనాడు తర్వాత దేశంలో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేసిన రెండవ రాష్ట్రం ఉత్తరప్రదేశ్.

## దేశ రక్షణ కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం

## ఇండియన్ ఆర్మీ

వివరాలు 2లో..



- ఇరు దేశాల యుద్ధంలో పాక్ ఆర్మీకి భారీ నష్టం వాటిల్లింది
- పాక్ తప్పుడు కథనాలు ప్రచారం చేసింది
- భారత్ ఎయిర్ బేస్ పై దాడి చేసినట్లు అసత్య ప్రచారం చేశారు
- పాక్ చెప్పినట్లు.. భారత్ ఆర్మీకి ఏమీ నష్టం జరగలేదు
- ఎల్ఓసీ దగ్గర పాక్ తీవ్రంగా నష్టపోయింది.

## ఉగ్రవాదంపై ఐక్యపోరు



సర్వ మత ప్రతినిధుల సమావేశంలో గవర్నర్

కాల్పుల విరమణ శుభపరిణామం : చంద్రబాబునాయుడు

మానవత్వానికే తొలి ప్రాధాన్యత : పవన్‌కల్యాణ్

చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి

ప్రపంచానికి ముప్పుగా మారిన ఉగ్రవాదంపై కుల, మతాలకు అతీతంగా ఐక్య పోరు చేయాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. అన్ని మతాలకు చెందిన ప్రతినిధులతో రాజ్‌భవన్‌లో శనివారం సాయంత్రం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడి, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలను వివరించారు. సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతున్న సైనికులకు అండగా ఉండాలని అన్నారు. ప్రపంచాన్ని ఉగ్రవాదం పీడిస్తోందని, అందరూ కలిసి దీనిని అడ్డుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో మత విద్వేషాలకు తావు లేదని అన్నారు. - మిగతా3లో



## సరిహద్దుల్లో ఉద్రిక్తత

కేంద్రమంత్రి బండి సంజయ్‌కు తెలుగు విద్యార్థుల లేఖ

- శ్రీనగర్ నుంచి స్వస్థలాలకు తెలుగు విద్యార్థులు
- సరిహద్దుల్లో బాంబుల మోతతో విద్యార్థుల ఆందోళన
- తమను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- వేంటనే స్పందించిన మంత్రి బండి

## యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- సమస్యలుంటే పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని ఇంజినీర్లను ఆదేశం
- ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదించిన తరహాలో ఇల్లందు మీదుగా నీరు ఇస్తే జిల్లా మొత్తానికి ప్రయోజనకరంగా ఉంటుంది
- అవసరమైన చోట లింక్ కెనాల్ ద్వారా పనులు చేపట్టవచ్చు





## 'ఇకపై ఉగ్ర చర్యలను యుద్ధంగానే పరిగణిస్తాం

- భారత్ హెచ్చరిక
- చర్యకు, ప్రతిచర్య గట్టిగానే ఉంటుంది.
- భవిష్యత్తులో ఉగ్రదాడులు జరిగినా.. వారికి మద్దతుగా నిలిచినా, దాన్ని యుద్ధ చర్యగానే పరిగణిస్తాం

## భారత సైన్యం పోరాటం అద్భుతం



- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం కలిచివేసిందన్నారు.
- తెలంగాణ రాష్ట్రం సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నా
- మన సైనికులకు బలాన్ని అందించి, ఉగ్రవాదులపై విజయం సాధించాలని మనసారా ఆకాంక్షిస్తున్నా

అమెరికా ఒక్లా హెూమా యూనివర్సిటీలో

## మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్న చందనా రెడ్డి



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే10:**
అమెరికాలో టాప్ యూనివర్సిటీ ఓక్లహెూమా యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ పట్టాను చందనారెడ్డి అందుకున్నారు. ఎస్ఆర్‌పురం మండలం రాజులూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ డాక్టర్ భాస్కర్ రెడ్డి సతీమణి చందనా రెడ్డి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విశ్వవిద్యాలయంలో టాప్ యూనివర్సిటీ ఒక్లహెూమ యూనివర్సిటీలో మాస్టర్స్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ పూర్తి చేయడం తో అమెరికాలో మిత్రులు చందనా రెడ్డి తల్లిదండ్రులు అభినందించారు.

## ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 10:**



పలమనేర్ నియోజకవర్గం గంగవరం మండలం, సాయినగర్, పలమనేరు నందు గల ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు 10.05.2025 వెలువడిన శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షా ఫలితాల నందు పలమనేరు పట్టణం లోనే అత్యధిక మార్కులు (జిపిఏ ) సాధించారు. బి ఎస్ సి నందు పి. హాసిని 9.75, వి. గౌతమి 9.3, వై.పావని 9.2, బి. జెడ్ సి నందు ఎం. అఫ్నాజ్ 9.20, వి. లావణ్య 9.10, ఎ. రూప 8.9, బిబిఎ నందు కె. హారిక 9.2, ఇ. మధురవాణి 9.0, జి తేజశ్విని 8.82,. బీకాం నందు బీ. రోహిణి 9.1 ఎస్.సమీనా 9.0, యు. సీమ 8.82 జి పి ఎ లతో పలమనేరు పట్టణంలో అత్యధిక జి పి ఎలు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మరియు మార్కుల సాధనకు తోడ్పడిన అధ్యాపక బృందాన్ని ఎంవిఆర్ డిగ్రీ కళాశాల కరెస్టాండెంట్ ఎంవీఆర్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మి సుధ అభినందించారు. కళాశాల మొత్తం మీద 98% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

## కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల మార్కుల ప్రభంజనం



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే10:**
ఎస్.వి. యూనివర్సిటీ విడుదల చేసిన ఐదవ సెమిస్టర్ ఫలితాలలో కుప్పం ప్రభుత్వడిగ్రీ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.చిదంబరం తెలిపారు. కళాశాల మొత్తం మీద 87.22 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇది యూనివర్సిటీ స్థాయిలోనే అత్యుత్తమ ఉత్తీర్ణత శాతమని ఆయన అన్నారు. కళాశాలకు చెందిన జి.వెన్నెల 9.41, వి.చందన, 9.40, ఎం.మౌనిక 9.39, కే.ఝాన్సీ 9.26, ఆర్.అభిత 9.25, ఎం.కరుణశ్రీ 9.19, ఎస్.వందన 9.05,జి.అనూయ 8.99, వి.దామిని 8.95, జి.రాధిక 8.87,డి . అమ్ములు 8.78, వి .వెండామణి 8. 75, వి.సంధ్య 8.72, డి. వి. దినేష్ 8.60, ఎన్.బి ఐశ్వర్య 8.55,కె.సంధ్య 8.52, జి అమరావతి 8.45, ఎన్.వెంకటేష్ 8.27, జే.ఆర్. సుప్రిత సాయి భావన 8.26, కె. పల్లవి 8.22, ఎస్. ఉదయ్ కుమార్ 8.19, సి. సతీష్ 8.13, ఎమ్. ఉమావతి 8.05, జి. గాయత్రి 8.0.... గ్రేడ్ పాయింట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నారాయణ మూర్తి, అధ్యాపకులు ప్రదీప్ కుమార్,డాక్టర్ రాజ్య లక్ష్మి,డాక్టర్ చంద్రబాబు,డాక్టర్ కె.మాధవి మరియు అధ్యాపకులు అభినందించారు.

భారత సైన్యంకు సంఘీభావం

## జయం చేకూరాలని ప్రత్యేక పూజలు.

**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే10:**



శనివారం రాత్రి 07:30 గంటలకు వేంపల్ల గోవర్ధన్ ఆధ్వర్యంలో శ్రీనివాపురం (మిట్ట హరిజన వాడ) నందు భారతసైన్యంకు సంఘీభావం తెలుపుతూ,ఎప్పుడు మంచి పని తలపెట్టినా జయం కూరాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఐతే శనివారం సాయంత్రం 5:00 గంటల నుండి యుద్ధం విరమించడం,లేదా కొనసాగించడంపై భారత ప్రభుత్వం తీసుకునే నిర్ణయంకు తమ మద్దతు ఉంటుందని అన్నారు. ప్రతి శనివారం జరిపే భజనలు, ఉభయాలు అధ్యాత్మికకు ప్రతీకలుగానిలుస్తుంది. ఉభయదారులు కాకి సుబ్రహ్మణ్యం -మంజులమ్మగా పూజ లు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. గోవర్ధన్ ఆధ్వర్యంలో చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఢిల్లీ ప్రకాష్, గుత్తి త్యాగరాజు, చెరివి చిన్నియ్య, ఉ.చిన్నయ్య, కే వెంకటయ్య, నాగేష్, విజయ్, చక్రి, హేమభూషణం, పవన్, చందు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## ఉచిత కంటి వైద్య శిబిరం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 10:**
కుప్పం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుప్పం అర్బన్ పిఈఎస్ ఆస్పత్రిలో శనివారం నాడు పిఈఎస్ ఆసుపత్రి వారి సౌజన్యం తో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక కంటి సమస్యలు బాధపడుతున్న వారు వంద మందికి పైగా పాల్గొన్నారు. ప్రతి నెల రెండవ శనివారం నాడు లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ అడ్వైజర్ డా.ఎ.మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారు తమ నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలో పాల్గొని ఉచిత వైద్యాన్ని అందుకుంటున్నారని, ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు నిర్వహించి ఎవరైనా కంటి శస్త్ర చికిత్సకు అర్హులు అయితే వారికి అధునాతన సాంకేతికతో పిఈఎస్ ఆసుపత్రిలో చికిత్సను అందిస్తారని ఆయన తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వందమందిలో 18 మంది శస్త్ర చికిత్సకు వైద్యులు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. వైద్య సేవలో పాల్గొన్న వారికి ఈశ్వరం సోమశేఖర్ శాస్త్రి కుటుంబ సభ్యులు భోజన ఏర్పాట్లు చేసినారు. వారి కుటుంబ సభ్యులను లయన్స్ క్లబ్ డైరెక్టర్ సెల్వం అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు శివ తేవర్, డా.కృష్ణమూర్తి, శివ ప్రసాద్, అనిల్, పిఆర్ఓ ధనశేఖర్, విజయ్, సిబంది పాల్గొన్నారు.

## శీ ర్షిక: మాతృదినోత్సవ శుభాకాంక్షలు.



**హైదరాబాద్,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే10:**
తన గర్భం నుండి భూమిమీదకి తీస్కకొచ్చి లోకాన్ని పరిచయం చేస్తుంది అమ్మ..!
కనులు తెరిచిన క్షణం నుంచి చివరి దుప్పటి కప్పుకొనే వరకు బంధం కోసం కుటుంబం కోసం అందరికి ఆత్మీయత పంచి, అహర్నిశలు కష్టించి, తన ఇంటిని నందనవనం చేస్తుంది అమ్మ..! నీడలా వెన్నంటే ఉంటూ జ్ఞానాన్ని అందించే సరస్వతీ దేవిలా పెంచుతుంది అమ్మ..!
గురువులా లోకం పోకడలు, నవసమాజ నిర్మా ణానికి అవసరమైన అన్ని అర్హతలు కలిగిఉన్న ఒకబాధ్యత గలపౌరురాలుగా, పౌరుడిగా పెంచుతుంది అమ్మ..!
తొలి అడుగు తానై నడిపిస్తు మంత్రిగా,మార్గ దర్శిగా లోపాల్ని సరిదిద్దుతూ మన జీవి తానికి పునాదులు ఏర్పరుస్తు పెంచు తుంది అమ్మ..!
పచ్చని చెట్ల మధ్య గంతులు వేసే జింకపిల్లలా పెంచుతుంది అమ్మ..!
తరతరాల చరిత్రకు సాక్ష్యం అమ్మ,అమ్మ లేకపోతే జననం లేదు. అమ్మ లేకపోతే గమనం లేదు. అమ్మ లేకపోతే సృష్టిలో జీవం లేదు. అమ్మ లేకపోతే అసలు సృష్టే లేదు".. కంటి పాపలా కాపాడే అమ్మకి మాతృ దినోత్సవ శుభాకాంక్షలతో..
మంజుల పత్తిపాటి(కవయిత్రి).మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.చరవాణి 9347042218.

## శశి అమ్మ ఆర్థిక సహాయం అందించిన

### టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 10:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని వయోవృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులు, దీర్ఘకాలిక రోగగ్రస్తులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నా, కుప్పం పట్టణం కొత్తపేట14వ వార్డుకు చెందిన శశి అమ్మ వయోభారం కారణంగా వేలి ముద్రలు, కంటి పొరలు సైతం ఆధార్ కు సరిపోకపోవడంతో ఆధార్ అప్డేట్ కోసం ఆధార్ కేంద్రాన్ని సంప్రదించిన ప్రయోజనం లేక హైదరాబాదులోని ఆధార్ ప్రధాన కార్యాలయాన్ని సంప్రదించాల్సిందిగా సంబంధిత అధికారులు సూచించారని, అయితే హైదరాబాదు వెళ్లడానికి ఆర్థిక స్తోమత లేక కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్‌ను శశి అమ్మ సంప్రదించారు. ఈ విషయమై స్పందించిన టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు శశి అమ్మ హైదరాబాదు వెళ్లి రావడానికి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు.

## అశ్వ వాహనంపై పరమశివుడు

**చౌడేపల్లి, చిత్తూరు ఏక్స్ ప్రెస్,మే 10:**



స్థానిక మృత్యుంజయశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం పార్వతీ పరమశివులు అశ్వ వివాహనంపై విహరించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షితులు ఆధ్వర్యంలో భావించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను అశ్వంపై ఇచ్చి ఊరేగించారు అన్నం కులస్తులు ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా వ్యవహరించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని వివిధ విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు

## శ్రీ సిటీలో అలరించిన 'ఆత్రేయ గీతామృతం'



**శ్రీసిటీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే10:**
శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక బిజినెస్ సెంటర్లో శని వారం నిర్వహించిన'ఆత్రేయ గీతామృతం' కార్యక్రమం శ్రోతలను ఎంతగానో అలరించింది.మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య విస్తాలి శంకర రావు వక్తగా విచ్చేసి, ఆత్రేయ సినీగీతాలు, అందులోని అర్థవంతమైన సాహి త్యం, మాధుర్యం, ప్రాముఖ్యత గురించి చక్కగా వివరించారు. ప్రజా కవులుగా కిర్తించబడ్డ కొద్దిమంది సినీ కవుల్లో ఆత్రేయ ఒకరు. ప్రజలు మాట్లాడుకునే సరళమైన భాషలో ఆయన రచనలు సామాన్య జనం గుండె లోతులకు వెళ్లి, వారిని రంజింపచేశాయి. ఆయన పాటల్లో సామాజిక స్పృహ, ఆదర్శ భావాలు కనిపిస్తాయి. మానవ సంబంధాలు,మానవత్వాన్ని తట్టిలేపే సాహిత్యం ఆయనది. నాటక రచయితగా తన ప్రయాణాన్ని ప్రారంభించి సినీ రచ యిత గా స్థిరపడ్డారు. 1951లో దీక్ష సినిమా ద్వారా తన మొదటి సినీ గేయ రచనను మొదలుపెట్టి 4 దశాబ్దాలుగా మనస్సు, అనుబంధాలు, ప్రేమ, విరహం, స్నేహం, భక్తి గీతాలుగా 2 వేల పైచిలుకు పాటలు రాసినఘనత ఆత్రేయది' అంటూ పేర్కొ న్నారు.మూగమనసులు సినిమా లోని 'నా పాట నీ నోట పలకాలి చిలుక', 'ముద్ద బంతి పువ్వులో మూగకళ్ళ ఊసు లో', 'నీ ముక్కు మీద కోపం ముఖానికే అందం', తొలికోడి కూసింది సినిమాలోని 'అందమైన లోకమని,రంగురంగు లుంటా యని',మరోచరిత్ర లోని 'ఏ తీగ పువ్వును ఏ కొమ్మ కాసెను', 'కలసి ఉంటే కలదు సుఖము', ప్రేమ తరంగాలు చిత్రంలో 'మనసు ఒక మందారం', ఇలా అత్యంత ప్రాచుర్యం పొందిన ఆత్రేయ కొన్ని సినీ గీతాలను ప్రస్తావిస్తూ, వాటిని పాటలు, విశ్లేషణ రూపంలో సాగిన శంకరరావు ప్రసంగం అందరినీ ఎంతగానో అలరించా యి.ఈ కార్యక్రమం ప్రారంభంలో చెన్నై వేదవిజ్ఞాన వేదిక సంస్థ కార్యదర్శి కందనూరి మధు ప్రసంగకులు ఆచార్య శంకర రావు గురించి పరిచయ వ్యాఖ్యానం చేశారు. శ్రీసిటీ పీఆర్వో పల్లేటి బాలాజీ సమన్వయ కర్తగా వ్యవహరించగా,శ్రీసిటీ ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు, సూళ్లూరుపేట, శ్రీహరికోట,శ్రీసిటీ పరిసర ప్రాంతాల నుంచి పలువురు పాల్గొన్నారు.

## జాతరలో పూర్వపు అచారాన్ని కొనసాగించండి

### శాంతిభద్రతలు పరిరక్షణకు చర్యలు తీసుకోండి

### డీఎస్పీకి బీపీ అగ్రహారం వాసుల వినతి



**ఆశ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 10:**
శ్రీకాళహస్తి పట్టణంలోని బీపీఅగ్రహారంలో ప్రతియేటా నిర్వహించే గంగమ్మ జాతరలో అనవాయితీగా కొనసాగే పూర్వపు అచారాలకు ఎటువంటి అటంకాలు లేకుండా చూడాలని డీఎస్పీ నరసింహమూర్తికి ఈ ప్రాంత వాసులు విన్నవించారు. ఆ మేరకు శనివారం డీఎస్పీని కలిసి రాతపూర్వకంగా వినతిపత్రం అందించారు. ఈ నెల 13, 14 తేదీలలో గంగమ్మ జాతర జరుగుతుందని తెలిపారు. పూర్వకాలం నుంచి కూడా కొనసాగుతూ వస్తున్న సాంప్రదాయాన్ని కొంత మంది అడ్డకోవాలనే ప్రయత్నం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో గంగ జాతరను నిర్వహణ కోసం అనవాయితీగా వస్తున్న అచారాలకు భంగం కలుగకుండా చూడాలని కోరారు. అలాగే జాతర సందర్భంగా ఎటువంటి వివాదాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని విన్నవించారు. ఆ మేరకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఎస్పీ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ కమిటీ సభ్యులు, పలువురు బీపీఅగ్రహారం వాసులు, యువత పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా దర్శించుకున్న మాడుగుల ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే10:**
శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం విశాఖ పట్టణం జిల్లా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణగోపురం వద్ద ఆలయ అధికారులు, టీడీపీ యువనాయకులు మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేద పండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి కోసం అవస్థలు



**వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే10:**
వరదయ్యపాళెం మండలం,గోవర్ధనపురం గ్రామంలో గత నాలుగు రోజులుగా త్రాగు నీరు రావడం లేదు. గ్రామస్తులకి నీరురాక పోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కనుక స్థానిక ప్రజా ప్రతినిధులు, వరదయ్యపాళెం మండల పంచాయతీ సిబ్బంది ఈ యొక్క సమస్య పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

## డాక్టరేట్ అందుకున్న యువ నాయకుడు మిద్దింటి కిషోర్

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 10:**
చౌడేపల్లి మండలంల పొదలపల్లిగ్రామం రైతు కుటుంబలో జన్మించి పలురకాల సామాజిక సేవలుచేస్తూ రాజకీయంగా ఎదిగిన భారత్ వర్చువల్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారిచే యువనాయకుడు మిద్దింటి కిషోర్ శనివారం బెంగళూరు నగరంలోని భారత్ వర్చువల్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారిచే డాక్టర్ రేట్ పొందినారు. యువనాయకుడు మిద్దింటి కిషోర్ మాట్లాడుతూ తనసేవలు గుర్తించి, భారత్ వర్చువల్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారు డాక్టరేట్ రావడం,చాలా గర్వకార ణంగా ఉందన్నారు. ఇకపై మరిన్ని సేవా కార్యక్రమాలు సామాజిక కార్యక్రమాలలో కొనసాగిస్తానన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# సరిహద్దుల్లో ఉద్రిక్తత



**హైదరాబాద్:** యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయామని.. తమను ఆదుకోవాలని, కశ్మీర్ నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు షేర్-ఇ-కాశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం యూనివర్సిటీకి చెందిన ఏపీ, తెలంగాణ విద్యార్థులు శనివారం లేఖ రాశారు.వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. జిల్లా కలెక్టర్, వర్సిటీ డీన్‌తో బండి సంజయ్ మాట్లాడారు. తక్షణమే సురక్షిత ప్రాంతానికి తరలించాలని బండి సంజయ్ కోరారు. ఏపీ, తెలంగాణకు చెందిన 23 మంది విద్యార్థులను జమ్మూకశ్మీర్ యంత్రాంగం తరలిస్తున్నారు.

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో జమ్మూ కశ్మీర్ లోని యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయి ఆందోళనకు గురవుతున్న తెలుగు విద్యార్థులను జమ్మకశ్మీర్ అధికార యంత్రాంగం సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమైంది. తెలంగాణ, ఏపీకి చెందిన మొత్తం 23 మంది విద్యార్థులు కశ్మీర్ యుద్ధ ప్రాంతం నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జమ్మూ కశ్మీర్ లోని షేర్-ఇ-కాశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 23 మంది తెలుగు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. గత కొద్దిరోజులుగా పాకిస్తాన్ డ్రోన్ల సాయంతో, క్షిపణులతో కశ్మీర్‌లోని ప్రజలు నివసిస్తున్న ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్మీ శిబిరాలపై దాడి చేస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలంతా తీవ్రమైన భయాందోళనల్లో ఉన్నారు. ఎప్పుడు ఏమవుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీనికితోడు అక్కడి ఎయిర్ పోర్టులు మూసివేయడంతో అక్కడ చదువుకుంటున్న తెలుగు విద్యార్థులు బయటకు రాలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో తమ దుస్థితిని వివరిస్తూ 23 మంది తెలుగు విద్యార్థులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు లేఖ రాశారు.

పరిస్థితి భయానకంగా ఉంది.. సాయం చేయండి...

'మేము యుద్ధ ప్రాంతంలో చిక్కుకుని ఉన్నాం. మేం చదువుకునే విశ్వవిద్యాలయాల్లోనే ఉన్నప్పటికీ ఇక్కడి పరిస్థితి వేగంగా దిగజారిపోతోంది. పరిస్థితి భయానకంగా ఉంది. విమాన సేవలు నిలిపివేయడంతో మేము జమ్మూ కశ్మీర్ నుంచి బయటకు వెళ్లలేకపోతున్నాం. ఈ ప్రమాదకర ప్రాంతం నుంచి మమ్మల్ని తక్షణమే తరలించి ఆదుకోండి' అని విద్యార్థులు అభ్యర్థించారు. ఆ లేఖను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత జిల్లా కలెక్టర్, %ాఖఖాూాు% వర్శిటీ డీన్‌లతో మాట్లాడి తెలుగు విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచనతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం 23 మంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టింది.

# ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పారు

-మొదటిపేజీ తరువాయి


చెప్పారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థైర్యం, శక్తి, విజయం కలగాలని ఇవాళ(శనివారం) బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పహల్గామ్‌లో అమాయకులైన 26 మంది భారత పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చిచంపారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని పాకిస్తాన్ కుయుక్తులు పన్నుతోందని ధ్వజమెత్తారు. మన దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీయాలని, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని పాకిస్తాన్ చాలా ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. గతంలో భారత సైనికులు, పౌరులను కిరాతకంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హత్యచేశారని




మండిపడ్డారు. హైదరాబాద్‌లో కూడా లుంబినీ పార్కు, కోఠిలోని గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయ పరిసరాల్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు జరిపి చాలామందిని పొట్టనబెట్టుకున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ అమాయకులైన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మన దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండిస్తున్నారని చెప్పారు. భారత సైనికులకు అండగా నిలబడ్డారని తెలిపారు. దేశ భద్రత కోసం పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి గ్రామం, మండలం, జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత సైనికులకు మరింత ఆత్మస్థైర్యం కల్పించేలా ప్రజలు సంఘీభావాన్ని తెలియజేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఎడారిగా మారుతున్న మూసీ ప్రాజెక్టు

**నల్గొండ :** నాగార్జునసాగర్ ప్రాజెక్టు తర్వాత ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో అతిపెద్ద ప్రాజెక్టు మూసీకి ముప్పు పొంచి ఉంది. ఓవైపు మూసీ జలాశయానికి పూడిక ముప్పు ముంచుకొస్తుండగా.. మరోవైపు జలాశయ నీటి సామర్థ్యం తగ్గి ఆయకట్టు విస్తీర్ణం తగ్గిపోయింది.ఉమ్మడి పాలకులకు తోడు.. గత బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం పుణ్యమం టూ మూసీ ప్రాజెక్టు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యింది. పలుమార్లు ప్రాజెక్టు గేట్లు వరద నీటికి కొట్టుకుపోయిన నీరంతా సముద్రం పాలయ్యింది. 42వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మిం చిన మూసీ ప్రాజెక్టు నేడు శిథిలావస్థకు చేరుకుంటోంది.ఏటా వరద నీటికి భారీగా మట్టి వచ్చి ప్రాజెక్టులోకి చేరుతోంది. ఇటీవల కేంద్ర జలసంఘం నిర్వహించిన సర్వేలోనూ మూసీ ప్రాజెక్టు 15 శాతానికి పైగా పూడిపోయినట్టు నివేదికతో సహా బహిర్గతం చేసింది. నిజానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా నిండా ఉద్దండ నేతలే ఉన్నా.. మూసీ ప్రాజెక్టుపై మాత్రం శీతకన్ను వీడడం లేదు. మరోవైపు ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తగ్గి రైతాంగం భారీగా నష్టపోతున్నా.. అధికారులు, ప్రజాప్రతినిధులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు.మూసీ ప్రాజెక్టు నిర్మాణంలో అప్పట్లో మంచి టెక్నాలజీ వినియోగించారు. ప్రాజె క్టుకు గేట్ల కింది భాగంలో 10 స్కవర్ గేట్లను ఏర్పాటు చేశారు. వరద నీటిరూపంలో ప్రాజెక్టు గేట్ల వద్దకు చేరే మట్టి, బురదను స్కవర్ గేట్లు ఎత్తి బయటకు పంపే వీలు ఉంటుంది. అయితే 1987లో మూసీకి వచ్చిన వరద తాకిడికి 8వ నంబర్ స్కవర్ గేటు పూర్తిగా కొట్టుకుపోయిందిశిథిలావస్థకు చేరిన 10 స్కవర్ గేట్లను కాం క్రీట్తో పూర్తిగా మూసేయడంతో అప్పటికీ సమస్య తీరిపోయింది. కానీ ప్రాజెక్టు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని చెప్పాలి. వాస్తవానికి రంగారెడ్డి జిల్లా వికా రాబాద్ అడవుల్లో మొదలై.. హైదరాబాద్, భువనగిరి, నల్లగొండ జిల్లాల మీదుగా సూర్యాపేటకు వచ్చి చేరుతుంది.పైప్రాంతంలోని వరద నీటితో పాటు ఉపనదులు, వాగులు వంకల్లోని ఇసుక, మట్టి కొట్టుకుని ప్రాజెక్టులోకి భారీగా చేరు తుంది. ఈ పరిస్థితిని అప్పట్లోనే అంచనా వేసిన నిపుణులు మూసీ ప్రాజెక్టుకు స్కవర్ గేట్లు ఏర్పాటు చేశారు. కానీ గత పాలకులు వాటిని పట్టించుకోకుండా కాంక్రీట్తో



స్కవర్ గేట్లను మూసేయడంతో సిల్ట్ బయటకు పోయే పరిస్థితి లేకపోయింది. దీంతో మూసీ ప్రాజెక్టు ఏటేటా పూడిపోతోంది.మూసీ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ, నల్లగొండ నియోజకవర్గాల పరిధిలోని 40 గ్రామాలకు చెందిన 41,800 ఎకరాల్లో ఖరీఫ్ వరి సాగుకు నీటిని అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నారు.అయితే ఆ సమయంలో ఆశించిన మేరకు వరద ప్రాజెక్టుకు చేరకపోవడంతో 1973లో దీన్ని యాసంగిలో ఆరుతడి పంటలకు నీటిని అందించే ప్రాజెక్టుగా మార్చిన అధికారులు సాగు విస్తీర్ణాన్ని 33వేల ఎకరాలకు కుదించారు. నిజానికి ఈ ప్రాజెక్టు నిర్మించిన మొదట్లో సదరు 4 నియోజకవర్గాల్లోని 45వేల ఎకరాలకు సాగునీరు, సూర్యాపేట పట్టణానికి తాగునీటిని అందించిన ఘన చరిత్ర ఉన్న ఈ ప్రాజెక్టులో పూడిక చేరడంతో ప్రస్తుతం కేవలం 30వేల ఎకరాలకు సైతం నీటిని అందించలేని దుస్థితికి చేరింది. పూడికతో నిండి ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యాన్ని కోల్పోయింది.మూసీ ప్రాజెక్టులో పూడిక తొలగిస్తే.. దాదాపు 15వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం దక్కుతుంది. కొత్త ప్రాజెక్టులు నిర్మించడం కంటే.. ఉన్న ప్రాజెక్టులను కాపాడుకుంటే.. ఎన్నో వ్యయప్రయాసలు తప్పుతాయని రైతాంగం అభిప్రాయపడుతోంది.కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) గతేడాది హైడ్రోగ్రాఫిక్, రిమోట్ సెన్సింగ్ సాంకేతికతతో నిర్వహించిన సర్వే మూసీకి పూడిక ముప్పును హెచ్చరించింది. దేశవ్యాప్తంగా 87జలాశయాలు పూడిక కారణంతో వేగంగా నీటినిల్వ సామర్థ్యాన్ని కోల్పోతున్నాయని పేర్కొన్న సీడబ్ల్యూసీ సర్వేలో తెలంగాణలోని ఉస్మాన్సాగర్తో పాటు మూసీ జలాశయం ఉన్నాయి.మూసీ జలాశయంలో ఇప్పటికే 15.32శాతం మేర సెడిమెంటేషన్(పూడిక) ఉందని పరిరక్షణ చర్యలు తప్పనిసరని ఈ సర్వే సూచించింది. 4.46టీఎంసీల నీటినిల్వ సామర్థ్యంతో నిర్మితమైన మూసీ నిర్మించిన నాటి నుంచి 2024వరకు 0.74టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయి ప్రస్తుత నీటినిల్వ సామర్థ్యం 3.72టీఎంసీలకు పడిపోయిందని పేర్కొంది. మూసీలో పూడిక తొలగింపు, పరిరక్షణ చర్యలు చేపట్టకుంటే 2084నాటికి జలాశయ సామర్థ్యం ఒక టీఎంసీ మేర తగ్గిపోతుందని హెచ్చరించింది.

## యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు



**హైదరాబాద్:** సీతారామ ఎత్తిపోతల పథకంతో పాటు సీతమ్మ సాగర్ ఆనకట్టను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పనుల పురోగతికి సంబంధించిన అంశాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి హైదరాబాద్ జలసౌధలో ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. ఇల్లందుకు సాగునీరు అందించే విషయమై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యను కూడా సమావేశానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనుమతులు, పనుల పురోగతి, భూసేకరణ, సంబంధిత అంశాలపై ఇంజినీర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. సమస్యలుంటే పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదించిన తరహాలో ఇల్లందు మీదుగా నీరు ఇస్తే జిల్లా మొత్తానికి ప్రయోజనకరంగా ఉంటుందని గుమ్మడి నర్సయ్య మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డిజైన్ ప్రకారం ముందుకెళ్తూ.. అవసరమైన చోట లింక్ కెనాల్ ద్వారా పనులు చేపట్టవచ్చని ఇంజినీర్లకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరగలేదన్న మంత్రి ఉత్తమ్ కుమార్.. కాంగ్రెస్ ప్రభుత్వ కృషితో నీటి కేటాయింపులు జరిగాయని మరోసారి తెలిపారు. సీతమ్మ సాగర్ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు రూపొందించామని.. పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తామన్నారు.

# ఉగ్రవాదంపై ఐక్యపోరు

-మొదటిపేజీ తరువాయి




అన్ని మతాలకు చెందినవారు ధృడమైన ఐక్యతతో ఉన్నారని చెప్పారు. ఉగ్రవాదం ఎక్కడున్నా దేశంలో తీవ్ర అనిశ్చిత పరిస్థితికి దారితీస్తుందని తెలిపారు. సరిహద్దుల్లో జరుగుతున్న పోరాటంలో రాష్ట్రానికి చెందిన జవాను మురళీనాయక్ మరణించారని చెబుతూ ఆయనకు నివాళులర్పించారు. పాకిస్తాన్ నుండి వచ్చిన విరమణ ప్రతిపాదన ను ఒప్పుకోవడం చూస్తే మన దేశానికి యుద్ధం చేయాలన్న ఆలోచన ఎప్పుడూ లేదన్న విషయం అర్థమవుతోందని చెప్పారు. కాల్పుల విరమణ శుభపరిణామమని ఆయన చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ భారతదేశం సహనానికి మారుపేరని తెలిపారు. ఎన్ని, మతాలు కులాలు ఉన్నా మొదటి ప్రాధాన్యత మానవ త్వానికే అని అన్నారు. దేశాన్ని విడగొట్టడానికి అనేక రకాల శక్తులు ప్రయత్నిస్తుంటా యని, వాటిని ఐక్యంగా ఎదుర్కొంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ దేశ రక్షణకు అవసరమైన విధంగా కేంద్రానికి సంపూర్ణ సహకారం ఇస్తామన్నారు. డిజిపి హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్రంలో తీసుకుంటున్న రక్షణ చర్యలను వివరించారు. తొలుత వేర్వేరు, మతాలు, సంస్థలకు చెందిన ప్రతినిధులు మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరులో ఏకతాటిపై ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో హెూంశాఖ మంత్రి అనిత కూడా పాల్గొన్నారు.

## పట్నంలో పుట్టగొడుగుల్లా ప్రైవేటు ఆస్పత్రులు..

-మొదటిపేజీ తరువాయి

వసూళ్లు చేస్తూ అమాయకపు ప్రజలను నిండా ముంచుతున్నారు. దీనిపై స్పందించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తోంది.

పట్టణంలో సుమారు 20 వరకు ప్రైవేటు దవాఖాలను నెలకొల్పి వాటిలో స్టాఫ్ నర్సుల ద్వారా చికిత్సలు నిర్వహించి అమాయకులను బలి తీసుకుంటున్నారు. ఇటీవల ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని మంచాల రోడ్డులోగల విజయలక్ష్మి ఆస్పత్రిలో ఓ మహిళకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిర్వహించగా, అది వికటించింది. ఆ సంఘటన మరువకముందే నగరంలో ఉన్న వైద్యురాలు.. స్టాఫ్ నర్సుల చేత వాట్సప్‌కాల్‌లో వైద్య చికిత్సలు చేయించటం ద్వారా ఓ తల్లి కడుపులోనే ఇద్దరు కవలల పిల్లలు మృతిచెందారు.

**ప్రైవేటు దవాఖానల్లో కొనసాగుతున్న భ్రూణహత్యలు**

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గతంలో ఓ ప్రైవేటు దవాఖానలో డెలవరీ కోసం వచ్చిన ఓ గిరిజన మహిళ ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అప్పటికే ఆ మహిళకు ఇద్దరు ఆడపిల్లలు ఉండటంతో తనకు మగబిడ్డ కావాలనుకుంటే ఆడబిడ్డ పుట్టిందని, ఈ బిడ్డను నేను సాకలేనని చెప్పటంతో ఆ ఆస్పత్రి యాజమాన్యం ఆడబిడ్డను ఇతరులకు విక్రయించేందుకు సహాయంచేసింది. దీంతో వైద్యారోగ్యశాఖ అధికారులు ఆ దవాఖానను సీజ్ చేశారు. మళ్లీ రెండు నెలల తర్వాత అదే వైద్యులు పేరుమార్చి దవాఖానాను కొనసాగిస్తున్నారు. ఇలాంటి ఘటనలు ఇబ్రహీంపట్నంతోపాటు యాచారం మండలం మాల్‌లోని పలు ప్రైవేటు హాస్పిటళ్లలో కడుపులోనే ఆడబిడ్డలను చిదిమేస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గిరిజన తండాల్లోని ఆర్ఎంపీ డాక్టర్ల ద్వారా ఈ ఆస్పత్రులకు రెఫర్ చేయించుకుని ఆడబిడ్డలు ఉంటే కడుపులోనే చిదిమేస్తున్నారని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవల్సిన వైద్యారోగ్యశాఖ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవటం లేదని గ్రామీణప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.

**ప్రైవేటు ఆస్పత్రికి పోతే భయం.. భయం..**

ఓవైపు ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వైద్య చికిత్సలు నిర్వహించటంలేదు, వైద్యులు కూడా సకాలంలో అందుబాటులోకి రాకపోవటంతో చేసేదేమీలేక ప్రజలు ప్రైవేటు ఆస్పత్రులను సంప్రదిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యులు లక్షల ఫీజులు వసూళ్లు చేస్తూ పేదప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అర్హతలేని వైద్యులతో వైద్య చికిత్సలు నిర్వహిస్తూ%ొ% ఆస్పత్రుల్లోనే మెడికల్ షాప్‌లను ఏర్పాటు చేసుకుని, అవసరం లేని మందులు రాసి వేలల్లో డబ్బులు వసూళ్లుచేసి మళ్లీ తిరిగి అవే మందులు మెడికల్‌షాప్‌కి తీసుకెళ్లి విక్రయిస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలొస్తున్నాయి. ఇలాంటి వాటిపై ఓ కన్నేసి చర్యలు తీసుకోవల్సిన ప్రభుత్వ అధికారులు కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోవటంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**అందుబాటులో ఉండని వైద్యులు..**

ప్రైవేటు ఆస్పత్రులను స్థాపించిన వైద్యులు, యాజమాన్యాలు అందుబాటులో ఉండరు. ఇక్కడ ఆస్పత్రిని ఏర్పాటుచేసి వారు నగరంలోని పెద్దపెద్ద దవాఖానాల్లో చికిత్సలు నిర్వహిస్తుంటారు. ఇక్కడ ఎమర్జెన్సీగా ఎవరైనా వైద్యంకోసం వస్తే నగరం నుంచే ఆన్‌లైన్‌లో ఇక్కడ ఉన్న అనుభవం లేని నర్సులతో చికిత్సలు చేయిస్తున్నారు. దీంతో ఎంతోమంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. అలాగే, గంటల తరబడి వైద్యుల కోసం నిరీక్షించి.. నిరీక్షించి ప్రాణాలు పోగొట్టుకోవల్సిన పరిస్థితులు కూడా దాపురిస్తున్నాయి. ఒకరిపేరున ఆస్పత్రి ఏర్పాటుచేస్తారు. ఆయన ఎవరో కూడా ఇక్కడ ఉండరు. అర్హత ఉన్న ఓ వైద్యుని పేరున ఆస్పత్రి ప్రారంభించి ఆయనకు ఎంతో కొంత ముట్టచెప్పి.. ఇక్కడ ఆస్పత్రిని మాత్రం అర్హతలేని నర్సులతో, ఆర్ఎంపీ డాక్టర్లతో నిర్వహిస్తున్నారు. ఇలాంటి వారిపై పూర్తి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, అర్హతలేని ఆస్పత్రులను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## డాక్టరేట్ అందుకున్న
## యువ నాయకుడు మిద్దింటి కిషోర్



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 10:**
చౌడేపల్లి మండలంల పొదలపల్లిగ్రామం రైతు కుటుంబలో జన్మించి పలురకాల సామాజిక సేవలుచేస్తూ రాజకీయంగా ఎదిగిన భారత్ వర్చువల్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారిచే యువనాయకుడు మిద్దింటి కిషోర్ శనివారం బెంగళూరు నగరంలోని భారత్ వర్చువల్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారిచే డాక్టర్ రేట్ పొందినారు. యువనాయకుడు మిద్దింటి కిషోర్ మాట్లాడుతూ తనసేవలు గుర్తించి, భారత్ వర్చువల్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారు డాక్టరేట్ రావడం,చాలా గర్వకార ణంగా ఉందన్నారు. ఇకపై మరిన్ని సేవా కార్యక్రమాలు సామాజి క కార్యక్రమాలలో కొనసాగిస్తానన్నారు..

## పాకిస్తాన్‌కు అంతర్జాతీయ
## రుణ సంస్థల నుంచి భారీగా అప్పు!

గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించులేదని ఆరోపించింది. ఐఎంఎఫ్ నుంచి నిధులు వస్తూ ఉంటే.. పాక్ వాటిని సైన్యానికి, ప్రభుత్వ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదుల కోసం వినియోగిస్తుందని భారత్ ధ్వజమెత్తింది. ఆ నిధులను పాక్ సక్రమంగా వినియోగించి ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేదని చెప్పుకొచ్చింది భారత్. అంతర్జాతీయ ద్రవ్య నిధి ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ చివరకు పాకిస్తాన్‌కు రుణం ఇచ్చేందుక అంగీకరించింది.




1 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో దాదాపు రూ.8540 కోట్లు.)అదే పాకిస్థాన్ కరెన్సీలో దాదాపు రూ.28 వేల కోట్ల రుణం అందించడానికి అంగీకరించింది. ఐఎంఎఫ్ పాకిస్తాన్‌కు రుణాలు అందించటంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రుణ ప్రతిపాదనను ఓటింగ్‌కు ఉంచినప్పుడు భారతదేశం మాత్రమే ఆ ఓటింగ్‌కు దూరంగా ఉంది. ఐఎంఎఫ్ నిర్ణయాన్ని వ్యతిరేకిం చడానికే భారతదేశం ఈ నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ కింద ఇవ్వదలచిన 700 కోట్ల డాలర్లలో 100 కోట్ల డాలర్ల విడుదల, కొత్త అప్పు కింద మరో 130 కోట్ల డాలర్లు.. మొత్తం కలిపి 230 కోట్ల డాలర్ల రుణం ఇచ్చే ప్రతిపాదనలను పరిశీలించేందుకు ఐఎంఎఫ్ శుక్రవారం బోర్డు మీటింగ్ నిర్వహించింది. కానీ, పాక్ అప్పు ఇచ్చే విషయంలో ఓటింగ్‌కు దూరంగా ఉండటం ద్వారా భారతదేశం తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేసింది. అధికారికంగా తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. గత35 ఏళ్లలో 28 సార్లు పాక్ అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాలు తీసుకుందని, గడిచిన ఐదేళ్లలో నాలుగు ఐఎంఎఫ్ ప్రోగ్రామ్‌లు పాక్‌లో అమలయ్యాయని గుర్తుచేసింది. కానీ, ఆ రుణాలు ఇచ్చే సమయంలో ఐఎంఎఫ్ పెట్టే షరతులకు కట్టుబడి ఉండడంలో, వాటిని అమలు చేయడంలో మాత్రం పాక్‌కు ఎప్పుడు కట్టుబడి లేదని, ఈ విషయాల్లో పాక్‌కు ఎక్కడా మంచి రికార్డు లేదని భారత్ ధ్వజమెత్తింది. గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించులేదని ఆరోపించింది. ఐఎంఎఫ్ నుంచి నిధులు వస్తూ ఉంటే.. పాక్ వాటిని సైన్యానికి, ప్రభుత్వ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదుల కోసం వినియోగిస్తుందని భారత్ ధ్వజమెత్తింది.

## మే 15 వరకు పౌర విమానాల
# రాకపోకలపై ఆంక్షలు

ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్‌పై కొనసాగుతున్న చర్యల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . దేశవ్యాప్తంగా 32 విమానాశ్రయాలను గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తాన్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్‌పై కొనసాగుతున్న చర్యల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . దేశవ్యాప్తంగా 32 విమానాశ్రయాలను గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తాన్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే, దేశవ్యాప్తంగా 24 విమానాశ్రయాలలో విమాన కార్యకలాపాలు శనివారం (మే 10) వరకు మూసివేస్తున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం (మే 8) ప్రకటించింది. కానీ పాకిస్తాన్ నుండి నిరంతర దాడులు జరిగిన తరువాత, కేంద్ర ప్రభుత్వం తేదీని పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. మే 15 వరకు కేంద్ర ప్రభుత్వం మూసివేయాలని నిర్ణయించిన 24 విమానాశ్రయాలలో చండీగఢ్, శ్రీనగర్, అమృత్సర్, లూథియానా, భుంటార్, కిషన్‌గఢ్, పాటియాలా, సిమ్లా, జైసల్మేర్, పఠాన్‌కోట్, జమ్మూ, బికనీర్, లేహ్, పోర్‌బందర్ సహా అనేక ఇతర విమానాశ్రయాలు ఉన్నాయి. ఈ విమానాశ్రయాలన్నీ భారతదేశం–పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న నగరాల్లో ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితిలో, భద్రత దృష్ట్యా ఇవన్నీ మూసివేయడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. భారతదేశం–పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న వివాదం దృష్ట్యా, అనేక



విమానయాన సంస్థలు ప్రయాణీకులకు ప్రయాణ సలహాను జారీ చేశాయి. విమానాశ్రయ మూసివేతలు, పెరిగిన భద్రతా ప్రోటోకాల్‌ల గురించి ప్రయాణీకులు తమను తాము అప్‌డేట్ చేసుకోవాలని కోరుతూ కంపెనీలు సలహాలు జారీ చేశాయి. ఎయిర్ ఇండియా శుక్రవారం (మే 9) సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ –పోస్ట్‌ను షేర్ చేసింది. "విమానయాన అధికారులు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాల మూసివేత ప్రస్తుతానికి కొనసాగు తుంది. ఇంతలో, జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్సర్, చండీగఢ్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే అన్ని విమానాలు గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు రద్దు చేయబడ్డాయి" అని ఎయిర్‌లైన్ కంపెనీ పోస్ట్‌లో రాసింది. "ప్రస్తుత సమయంలో, ప్రయాణానికి చెల్లుబాటు అయ్యే టిక్కెట్లను కలిగి ఉన్న వినియోగదారులందరికీ ప్రయాణ మార్పు లేదా టికెట్ రద్దుపై పూర్తి వాపసు విషయంలో ధరపై ఒకేసారి తగ్గింపు ఇవ్వడం జరుగుతుంది" అని కంపెనీ పేర్కొంది.

## ఎఫ్‌ఎంసిజి అమ్మకాల్లో మందగమనం

రోజవారి అవసరాల కోసం అత్యంత ఎక్కువగా ఉపయోగించే ఎఫ్‌ఎంసిజి అమ్మకాలు మందగించాయి. ప్రస్తుత ఏడాది మార్చితో ముగిసిన త్రైమాసికంలో వీటి విక్రయాలు ఏకంగా 5.1 శాతం క్షీణించాయని నీల్సన్‌ఐక్యూ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. పానియాలు, కస్మోటిక్స్, ప్యాకేజింగ్ ఫుడ్, క్లీనింగ్ ఉత్పత్తులు, పెన్నులు, పెన్సిళ్లు తదితర ఉత్పత్తులు ఎఫ్‌ఎంసిజి రంగంలోకి వస్తాయి. తక్కువ విలువ కలిగి ఎక్కువగా అమ్ముడయ్యే ఈ ఉత్పత్తుల అమ్మకాలు 2024 ఇదే మార్చి త్రైమాసికంలో 6.1 శాతం వృద్ధిని సాధించాయి. గడిచిన ఐదు త్రైమాసికాల నుంచి వీటి వృద్ధి సన్నగిల్లిందని నీల్సన్ రిపోర్ట్ పేర్కొంది. గ్రామీణ మార్కెట్ పట్టణ మార్కెట్ కంటే వేగంగా వద్ధి చెందుతూనే ఉంది. ఈ మార్కెట్ పట్టణాల కంటే గ్రామీణంలో ఎక్కువగా పెరుగుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోనూ అమ్మకాలు అంతంత మాత్రంగానే నమోదయ్యాయి. "2024 తొలి త్రైమాసికంలోని డిమాండ్‌తో పోల్చితే 2025 ప్రథమ త్రైమాసికంలో గ్రామీణ వినియోగదా రుల డిమాండ్ స్వల్పంగా పెరిగింది. పట్టణ మార్కెట్లతో పోల్చితే గ్రామీణ మార్కెట్లే మెరుగ్గా ఉన్నాయి. ముఖ్యంగా ద్రవ్యోల్బణం పెరుగుదల, మార్కెట్లలో మార్పుల వల్ల చిన్న సంస్థలు, ఆన్‌బ్రాండెడ్ సంస్థలు రెండంకెల వృద్ధిని నమోదు చేశాయి. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన మార్చి త్రైమా సికంలో అహార వినియోగ వృద్ధి 6 శాతం నుంచి 4.9 శాతా నికి పడిపోయింది. గృహ, వ్యక్తిగత సంరక్షణ విభాగం అమ్మ కాల్లో 5.7 శాతం పెరుగుదల చోటు చేసకుంది. అయితే.. గతేడాది మార్చి



త్రైమాసికంలో 10.8 శాతం వృద్ధితో పోల్చితే చాలా తక్కువ." అని నీల్సన్‌ఐక్యూ రిపోర్ట్ పేర్కొంది.

## ఆసియా కప్ స్థానంలో ఐపీఎల్..
# బీసీసీఐ వ్యూహం ఫలించేనా!

సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ 18వ సీజన్‌ను వారం పాటు వాయిదా పడింది. వారం తర్వాత పరిస్థితి ఏంటీ? అనేది ఇప్పుడు అభిమానులతో పాటు ఫ్రాంచైజీ యజమానులకు అంతుచిక్కడం లేదు. అయితే.. బీసీసీఐ మాత్రం త్వరలోనే మిగతా 16 మ్యాచ్‌లకు కొత్త షెడ్యూల్ ప్రకటించేందుకు సిద్ధమవుతోంది. త్వరితగతిన టోర్నీని నిర్వహించడంపై దృష్టి సారించిన భారత బోర్డు.. కొన్ని కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశముంది. వాటిలో ఆసియా కప్ ఆతిథ్యాన్ని వదులుకోవడం ఒకటి. ఇక రెండోది బంగ్లాదేశ్‌తో పర్యటనను రద్దు చేసుకోవడం. వీటిలో ఏదో ఒకటి సాధ్యమైనా ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో 18వ సీజన్ తదుపరి మ్యాచ్‌లు ఆడించేందుకు వీలుంటుంది. ఇంతకూ.. బీసీసీఐ వ్యూహం ఫలించేనా? అనేది అందరినీ ఆలోచింపజేస్తుంది.

### ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో

'దేశంలో నెలకొన్న పరిస్థితులు.. ఆటగాళ్ల భద్రత దృష్ట్యా ఐపీఎల్‌ను వారం పాటు వాయిదా వేశాం. ప్రస్తుతానికైతే లీగ్ నిర్వహణపై తుది నిర్ణయానికి రాలేదు. అయితే.. ఈ మూడు రోజుల్లో ఏం జరుగుతుంది? అనేది ఆసక్తిగా గమనిస్తున్నాం. పరిస్థితులు చక్కబడ్డాక కొత్త షెడ్యూల్ ప్రకటిస్తాం' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయని క్రిక్‌బజ్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ తదుపరి మ్యాచ్‌లను ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో నిర్వహిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అది కూడా రెండు మూడు డబుల్ హెడర్‌లు ఆడించడం ద్వారా తక్కువ సమయంలోనే ఐపీఎల్‌ను పూర్తి చేయవచ్చని బీసీసీఐ భావిస్తోందట. ఆగస్టులో భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటనకు




వెళ్లాల్సి ఉంది. అదే సమయంలో ఇంగ్లండ్ వేదికగా ది హండ్రెడ్ లీగ్ షురూ కానుంది. ఆగస్టు 5 నుంచి 31 వరకు జరిగే ఈ లీగ్ కోసం విదేశీ ఆటగాళ్లు కొందరు ఐపీఎల్‌ను వీడాల్సి రావచ్చు. ఇక సెప్టెంబర్‌లో కరీబియన్ ప్రీమియర్ లీగ్ ఉంది. ఆగస్టు 14 నుంచి సెప్టెంబర్ 21 వరకూ ఈ టోర్నమెంట్ సాగుతుంది. అయితే.. బీసీసీఐ వినతి మేరకు వెస్టిండీస్ బోర్డు సీపీఎల్ తేదీలను మార్చే అవకాశం ఉంది. కానీ, భారత బోర్డు మాత్రం ఆసియా కప్ ఆతిథ్యం వదులుకోవడం లేదా తటస్థ వేదికపై జరిపించడం ద్వారా.. ఐపీఎల్‌ను విజయవంతం చేసే అవకాశముంది. టీ20 ఫార్మాట్లో జరిగే ఈ 17వ ఎడిషన్ తేదీలు, వేదికలో మార్పు చేర్పులపై బీసీసీఐ ప్రతిపాదన చేస్తే.. అందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

## స్పోర్ట్స్

### లంకతో ఫైనల్..
### టైటిల్‌పై కన్నేసిన భారత అమ్మాయిలు..!




వన్డే వరల్డ్ కప్ ముందు భారత మహిళల జట్టు ముక్కోణపు వన్డే సిరీస్ ఫైనల్లో శ్రీలంకతో తలపడనుంది. టాపార్డర్, మిడిలార్డర్ సమిష్టిగా రాణిస్తుండడం, బౌలర్లు చెలరేగుతుండడంతో టీమిండియాకు విజయావకాశాలు మెరుగ్గానే ఉన్నాయి. అయితే.. చమరి ఆటపట్టు బృందాన్ని తక్కువ అంచనా వేయడానికి లేదు. లీగ్ దశలో ఇరుజట్లు చెరొక మ్యాచ్ గెలుపొందాయి. దాంతో, ఆదివారం ప్రేమదాస స్టేడియంలో జరుగబోయే బిగ్ ఫైట్‌లో విజయం ఎవరిని వరిస్తుంది? ట్రోఫీని ముద్దాడేది ఎవరు? అనేది ఆసక్తికరంగా మారింది. టీ20 వరల్డ్ కప్‌లో దారుణ ప్రదర్శన తర్వాత భారత జట్టు పుంజుకుంది. ముక్కోణపు సిరీస్‌లో సమిష్టిగా రాణిస్తూ శ్రీలంక, దక్షిణాఫ్రికాలకు చెక్ పెట్టింది. ఆరంభ పోరులో ఓపెనర్లు ప్రతీకా రావల్ అర్ధ శతకంతో రెచ్చిపోగా లంకపై 9 వికెట్ల తేడాతో గెలుపొందింది హర్మన్‌ప్రీత్ సేన. ఆ తర్వాత సఫారీలను 15 పరుగుల తేడాతో చిత్తు చేసింది. అయితే.. తదుపరి పోరులో శ్రీలంక 3 వికెట్లతో విజయం సాధించి భారత్‌కు షాకిచ్చింది. ఆ తర్వాత దక్షిణాఫ్రికాను ఓడించిన ఇండియా.. ఫైనల్‌కు దూసుకెళ్లింది. టైటిల్ పోరులో ఆతిథ్య లంకను ఢీ కొట్టేందుకు సిద్ధమైంది. ఆదివారం 4:30 గంటలకు మ్యాచ్ షురూ కానుంది

### ట్రోఫీ కల సాకారం

నిరుడు ఆసియా కప్ ఫైనల్లో భారత జట్టు ఆధిపత్యానికి శ్రీలంక గండి కొట్టింది. హర్మన్‌ప్రీత్ కౌర్ బృందానికి షాకిస్తూ శ్రీలంక విజేతగా నిలిచింది. దంబుల్లా వేదికగా జరిగిన మ్యాచ్‌లో లంక బౌలర్ల ధాటికి భారత్ 165 పరుగులకే పరిమితమైంది. ఛేదనలో ఆదిలోనే వికెట్లు పడినా హర్షిత సమరవిక్రమ 69 అజేయంగా నిలిచి చిరస్మరణీయ విజయంతో ట్రోఫీ కలను సాకారం చేసింది.